ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 31-07-2025 పేజీలు : 7

వరంగల్ : వరుసగా నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలతో ఖరీఫ్ సాగుపై రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే వచ్చినా నెలరోజులపాటు వర్షాలు అడపాదడపా కూడా కురియకపోవడంతో ఈసారి కరువు తప్పదా అన్న అనుమానాలు కలిగాయి. నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలతో జిల్లాలో వరినాట్లు ముమ్మరమయ్యాయి. ఎగువన వర్షాలు కురిసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరు వచ్చి చేరుతుండడంతో త్వరలోనే ప్రాజెక్టు నీరు కూడా విడుదల చేసే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. వర్షపు నీరు, బావుల నీటితో నాట్లు వేసుకుంటే మరో దఫా మూడు నాలుగు రోజులపాటు ప్రస్తుతం కురిసిన మాదిరిగానే వర్షాలు వస్తే ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి విడుదల ప్రారంభిస్తారని భావిస్తున్నారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు కురిస్తే త్వరలోనే ప్రాజెక్టు నీటి విడుదల ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్న రైతులు వరినాట్లను ముమ్మరం చేస్తున్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో వ్యవసాయశాఖ 2,76,500 ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేసింది. ఇప్పటికే 1,71,523 ఎకరాల్లో రైతులు నాట్లు వేశారు. మరో లక్షా 5 వేల ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉన్నది. ప్రస్తుతం వర్షపు నీటితో పొలాలన్నింటినీ దున్ని రైతులు నాటుకు సిద్ధం చేశారు.

# ఖరీఫ్ పై ఆశలు



## చేయూత పెన్షన్స్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం

- ముఖచిత్రంతో చేయూత పెన్షన్లకు పరిష్కారం
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణాలను మొదలు పెట్టాలి
- మున్సిపల్ కార్యకలాపాలు విస్తృత పరచాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



స్టేషన్ ఘనపూర్, జూలై 30 ( ప్రజాజ్యోతి)
జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో బుధవారం పర్యటించి చేయూత పెన్షన్స్‌లోసాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న ముఖచిత్రంతోగుర్తింపు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.

మిగతా 2లో...

## కాంగ్రెస్ నుండి బీజేపీ పార్టీలో చేరిన చింతలపల్లి యువనాయకులు

- స్థానిక సంస్థల ఎన్నికలలో సంగెం మండలంలో విజయధుధింబి మొగిస్తాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి




సంగెం,జూలై30(ప్రజాజ్యోతి):
బీజేపీ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి అన్నారు.

మిగతా 4లో...

## బోనాల పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఆగస్టు 6న తొర్రూరులో బోనాలపండుగ

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, జులై 30 ( ప్రజా జ్యోతి ):తొర్రూరు మున్సిపాలిటీలో జరుపుకునే బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రధాన అర్చకుడు ఓలేటి యాదగిరాచార్యులుతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆగస్టు 6న జరుపుకునేందుకు నిర్ణయించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ నిదర్శనమని అన్నారు. శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకుంటారని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు పొందాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానికులు సహకరించాలని కోరారు.ముత్యాలమ్మ ఆలయాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,ధరావత్ రాజేష్ నాయక్,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న, నర్సాటి గజానంద్, పంజాల ఉపేందర్, దొంగరి శంకర్,మనోహర్, హేమంత్ నాయక్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## పవర్ లిఫ్టర్ వంశి కి ఆర్థికసాయం

వాజేడు, జులై 30, (ప్రజాజ్యోతి): పవర్ లిఫ్టింగ్ లో ఇండియా తరపున ఇంటర్ నేషనల్ పోటీలకి సెలెక్ట్ అయ్యి నార్త్ అమెరికాలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మోడెం వంశి పోటీలో పాల్గొనేందుకు వెళ్లడానికి పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, చెరుకూరు లోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాప్ యజమాని కొత్తగట్టు సంతోష్ కుమార్ లు ఆర్థిక సాయం అందజేశారు. పేద కుటుంబంలో జన్మించిన వంశి నార్త్ అమెరికా వెళ్లడానికి 3 నుండి 4 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వంశి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు స్పందించిన పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ 5 వేల రూపాయలు, కొత్తగట్టు సంతోష్ 3 వేల రూపాయలు వంశి కి బుధవారం అందజేశారు.



## తెలంగాణ బీసీ ప్రజాసంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ గా ఉప్పల శ్రీవిద్య

వరంగల్,జూలై30(ప్రజాజ్యోతి):తెలంగాణ బీసీ ప్రజాసంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ గా కాశీబుగ్గకి చెందిన ఉప్పల శ్రీవిద్య ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు.ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ..బీసీ సమస్యల పోరాటాల కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర మహిళా కన్వీనర్ గంటి స్వప్న,రాష్ట్ర మహిళ కార్యదర్శి చిత్తారి రజిత జిల్లా మహిళా అధ్యక్షురాలు తురాయి రజిని,లకు ధన్యవాదాలు తెలిపారు.



## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



వాజేడు, జులై 30, (ప్రజాజ్యోతి): ములుగు జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్ వాజేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలో ఫార్మసీ, ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్ లని పరిశీలించారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సీజనల్ వ్యాధులు, రోజు వారీగా వచ్చే రోగుల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, ఈరెండు నెలలు ఇంటింటికి వెళ్లి వైద్య సర్వే చేయాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కొమరం మహేందర్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఫార్మసిస్ట్ రఘు, ల్యాబ్ టెక్నీషియన్ రజినికాంత్, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చేయూత పెన్షన్స్ లో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం

-ముఖచిత్రంతో చేయూత పెన్షన్లకు పరిష్కారం

-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను మొదలు పెట్టాలి

-మున్సిపల్ కార్యకలాపాలు విస్తృత పరచాలి

... జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



స్టేషన్ ఘనపూర్, జూలై 30 ( ప్రజాజ్యోతి) జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో బుధవారం పర్యటించి చేయూత పెన్షన్స్‌లోసాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న ముఖచిత్రంతోగుర్తింపు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులుతో సమావేశం నిర్వహించిమున్సిపల్ కార్యకలాపాలను సమీక్షించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇండ్లనిర్మాణాలు వెంటనే చేపట్టాలని తెలిపారు. లబ్దిదారులు మహిళా సంఘాలలో సభ్యులనుఇండ్ల నిర్మాణాలు చేపట్టేవిధంగాప్రోత్సహించాలన్నారు.చేయూతపెన్షన్లబ్దిదారులు ఆందోళనచెందరాదన్నారు.పెన్షన్లలోనివస్తున్నసాంకేతికసమస్యల నుతప్పనిసరిగాపరిష్కరిస్తామన్నారు.మున్సిపల్ ఆదాయం పెంచేందుకు ప్రణాళిక పరంగా ముందుకు వెళ్లాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

- మద్యం దుకాణాల పెంపుతో గ్రామాల్లో పెరుగనున్న అరాచకాలు
- మద్యం దుకాణాల పెంపు ఆలోచన వెంటనే వెనక్కి తీసుకోవాలి
- ఏ ఐ ఎఫ్ డి బ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్



నర్సంపేట/ప్రజాజ్యోతి: ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ప్రతి ఊరికో వైన్స్,పట్టణానికో పబ్ అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని,ఒకవైపు మద్యం , గంజాయి ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే,వారి భవిష్యత్తును మరింత అంధకారం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య %ళి%ఐ ఎఫ్ డీ డబ్ల్యూ%రి% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల రాగసుధ డిమాండ్ చేశారు. ఈ మేరకు 30 -7- 2025 రోజున నర్సంపేట లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ 'ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కేసీఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తానని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటి విస్మరిస్తూ ,2 వేల మద్యం షాపులు , 500 బార్ లకుకొత్తఅనుమతులుఇవ్వడాని కిసిద్ధపడటంసిగ్గుచేటన్నారు.గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు,యువత ఆరోగ్యం నాశనం అవుతుందని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం,విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి తాగుబోతులుగా తయారు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.మద్యం దుకాణాలు వద్దు – ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మహిళలకు భద్రత కల్పించాలని, మా ఊరిని మద్యం అనే మాయా లోకంలోకి లాగొద్దని ,విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా గుగ్గిల్ల ఎల్లన్న కు సన్మానం



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** దండోరా కళామండలి జనగామ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ ఎల్లన్న, దండోరా కళామండలి కళానాయకులందరికీ మంగళవారం జనగామ లోని జూబ్లీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వికలాంగులు, వృద్ధులు వితంతులు చేయూత పెన్షన్ల పెంపు సన్నాహక సమావేశంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఆనాటి లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమంలో పనిచేసినందుకు గాను ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మద్దతుగా నిలిచి, జనగామ జిల్లాలోని పల్లె పల్లెలో దండోరా కళాజాత నిర్వహించి మాదిగ, మాదిగ ఉపకులాలను చైతన్యవంతం చేసినందుకు గాను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రతాప్ దండోరా కళా మండలి జిల్లా అధ్యక్షులు, గట్టగళ్ళ సంజీవ రాష్ట్ర కళా నాయకులు, సురేష్ మహాజన, జవ్వాజి ప్రవీణ్ కుమార్, బూరుగు రవి గౌడ్, గద్దం రాజు, డప్పు సోమన్న, కంతి నర్సింగరావు, డోలక్ మహేందర్, మచ్చ రేష్మ, గంగరబోయిన మౌనిక, దామెర లావణ్య, కానుగంటి కవిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం లాంటి మట్టిని గంగారాం తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు






**పర్వతగిరి, జూలై 30 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ పర్వతాల శివాలయం గుట్టకు దిగువన హిటాచి మిషన్ ఉపయోగించి బండరాళ్లను చీల్చి చెట్లను తొలగించి బంగారం లాంటి మట్టిని గంగారం అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ల సహాయంతో ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి అమ్ముకుంటున్నారు అని గ్రామస్తులు, రైతులు, యాదవులు ఆరోపిస్తున్నారు. గత వారం పది రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా మొరం దందా నిర్వహిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం వెనక ఏమైనా రహస్యం ఉందా అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతులు మొరం టిప్పర్ ని ఆపి మీకు ఏమి అనుమతులు ఉన్నాయి ఎవరు నడపమంటున్నారు అని ప్రశ్నించగా.. ఇందిరమ్మ ఇండ్లకు పోయమని అధికారులు స్థానిక లీడర్లు చెప్పారని బహిరంగంగానే వారి పేర్లు చెప్పుకుంటూ మొరంధందా నిర్వహిస్తున్నారని రైతులు వెల్లడించారు. ఏది ఏమైనా ఇందిరమ్మ ఇల్ల పేరు చెప్పుకొని మొరంను పక్క గ్రామాలకు ఇతర మండలాలకు తరలించకుండా అధికారులు గంగారం పై చర్యలు తీసుకొని హిటాచి మిషన్ను టిప్పర్లను సీజ్ చేయాలని స్థానిక రైతులు ఆగ్రహంతో డిమాండ్ చేశారు. **స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి వివరణః**మండల తహసిల్దార్ వెంకటస్వామిని వివరణ కోరగా రిజర్వాయర్ నుండి మొరం తరలించడానికి టిప్పర్లకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. రిజర్వాయర్ నుండి మొరం తరలిస్తున్నారని మా నోటీసులోకి వచ్చింది. తక్షణమే మా సిబ్బందిని పంపించి పూర్తి సమాచారం తెలుసుకొని విచారణ చేపడతామని తెలిపారు.

# జగన్నాధ పెల్లి పాఠశాలకు మైక్ సెట్ బహూకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్

**రాయపర్తి జూలై 30 ప్రజా జ్యోతిః** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి , టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంమన బడి పిలుస్తుంది శీర్షికకు స్పందించిన రాయపర్తి మండల సీనియర్ నాయకులు నంగునూరి అశోక్ కుమార్.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామం ఎంపీపీ ఎస్ స్కూల్ (ప్రైమరీ పాఠశాల) 3 వారాల క్రింద పునః ప్రారంభించడం జరిగింది.వారి తండ్రి స్వర్గీయ నంగునూరి సోమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు నంగునూరి అశోక్ కుమార్ పాఠశాలకు సంబంధించిన మైక్ సెట్, బకేట్స్,వాలీబాల్, లాక్స్, సంబంధిత మెటీరియల్స్ పాఠశాల ఉపాధ్యాయులచే పిల్లలకు బుధవారం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు, నా గ్రామమైన జగన్నాధపల్లి ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా నేను మీకు అండగా ఉంటాను. మీ నంగునూరి అశోక్ కుమార్ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా డిజిటల్ రూపంలో మాక్ ఎలక్షన్స్






**నర్సంపేట/ప్రజాజ్యోతిః** నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ డిజిటల్ రూపంలో నిర్వహించినారు.దీనిలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ కల్వచర్ల అమర్ నాథ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సమాజంలో ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకోవడం కోసం ఈ ఎలక్షన్స్ నిర్వహిస్తున్నామని తెలిపినారు.అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థుల ఎన్నికలకమిషన్, వివిధ శాఖల వారు నిర్వహించేటువంటి విధులను గురించి తెలియజేసినారు. మన దేశ ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు... స్కూల్ కేబినెట్ ఎన్నికలు నిర్వహించి విజేతలను ప్రకటించడం జరిగింది అందులో భాగంగా హెడ్ బాయ్ గా కె వినీష్ 9వ తరగతి, **హెడ్ గర్ల్ గా కే లహరి 9వ తరగతి, సీపీఏ కెప్టెన్ గా పి.అభిలాష్, స్పోర్ట్స్ కెప్టెన్ గా అఫీఫా ,కింగ్స్ కెప్టెన్ గా ఆర్ .రక్షిక,మొగల్ కెప్టెన్ గా కె. అభిరామ్,సీజర్స్ కెప్టెన్ గా జె. నైనిక రెడ్డి,** ఫరోస్ కెప్టెన్ గా వీ. లాస్య ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విద్యా శ్రీధర్,డీజీఎం చేతన్,ఏజీఎం పద్మాకర్,అకాడమిక్ కో ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, చిరంజీవి,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, పిఈటిలు,శేఖర్,నిరోష లు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శివాలయ నూతనశిఖర ప్రతిష్ట మహోత్సవం



**తొర్రూరు, జూలై 30 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డుకు ఉన్న ఓంకారేశ్వర నిలయ ప్రాంగణం (పాటి మీద) ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న శ్రీ పార్వతి రామలింగే శ్వర స్వామి శివాలయం నూతన శిఖర ప్రతిష్ట మహోత్సవము ను భక్తుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శివ తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బుధవారం రోజున ఉదయం 8 గం.లకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆగమ సామ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఈ ప్రతిష్ట మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము , మాతృక పుజానాం , నవగ్రహ ఆరాధన మహా మృత్యుంజయ హవనం , రుద్ర హోమము, అఘోర హోమము, శాంతిహోమము ,మహా పూర్ణాహుతి, శిఖరాభిషేకము, ఆశీర్వచనము, తదితర పూజా కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతాయని చెప్పారు.అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు పత్తి సమ్మయ్య, పత్తి చిలకమ్మ , శివ తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా డిఎంహెచ్ ఓ డా. అప్పయ్య.





**పరకాల, జూలై 30, (ప్రజా జ్యోతి):**పరకాల మండలం నాగారం గ్రామ ఆరోగ్య ఉపకేంద్రమును, పరకాల ప్రాంతీయ వైద్యశాలను హనుమకొండ జిల్లా డిఎంహెచ్ ఓ డా. అప్పయ్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణులకు ప్రభుత్వం అందించే వ్యాక్సిన్ లను పరిశీలించారు. ఉపకేంద్ర రికార్డులను పరిశీలించి,ఐ సి టి సి సెంటర్, బ్లడ్ బ్యాంకు, బర్త్ ప్లాన్ ట్యాగ్డ్ ఫెసిలిటీ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ డా. అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ శాతాన్ని పెంచాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యం పై నమ్మకం కలిగే విధంగా వైద్యులు సేవ చేయాలని తెలిపారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రభుత్వాస్పటల్ సూపరింటెండెంట్ డా.గౌతమ్ చౌహాన్, ఆర్ ఎం ఓ డా. బాలకృష్ణ, సూపర్వైజర్ ప్రశాంతి, సునీత ఏ ఎన్ ఎం, హెల్త్ అసిస్టెంట్ లు శ్రీధర్, వేణుగోపాల్, విద్యాసాగర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**లిమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.**

**మంగపేట, జులై 30 ప్రజా జ్యోతి:**
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ అమ్మ లక్ష్మి ఇటీవల తీవ్ర జ్వరం మృతి చెందగా విషయం తెలుసుకుని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య చొరవ తో గురువారం జరగనున్న దశదిన కర్మలకు రూ:30000/-ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం



బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మణ్, మూగల చంటి, లంజపల్లి కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీజేపీ పార్టీలో చేరిన చింతలపల్లి యువనాయకులు

**-స్థానిక సంస్థల ఎన్నికలలో సంగెం మండలంలో విజయదుధుంబి మోగిస్తాం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి**

**సంగెం,జూలై30(ప్రజాజ్యోతి):**
బీజేపీ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున హనుమకొండ బీజేపీ కార్యాలయంలో మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీఆరెస్ నేతలు,కార్యకర్తలు బీజేపీలో చేరారు.వారికి బీజేపీ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పరకాల బాధ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు,విలువల




ఆధారంగానడిచేపార్టీబీజేపీపార్టీఅని,మేము'అంత్యోదయ'సిద్ధాంతాన్ని అనుసరిస్తామని,సమాజంలో చివరి వ్యక్తికి కూడా న్యాయం,అభివృద్ధి అందాలన్నదే మా లక్ష్యమని,బీజేపీ కుటుంబ పాలనలో నడిచే పార్టీ కాదని,ఇక్కడ ప్రతి కార్యకర్తకు ఎదగడానికి సమానఅవకాశాలు ఉంటాయని అన్నారు.ఇప్పటికే తెలంగాణలో గాలి బీజేపీ వైపుగా వీస్తోందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి,మెజారిటీ స్థానాలు గెలుస్తుందని విశ్వాసం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల బీజేపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న,జిల్లా కార్యదర్శి మొల్గురి శ్రీనివాస్(చౌకిదార్),తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ లో ఘనంగా మాక్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ




**గణపురం ప్రజాజ్యోతి జులై 30:**
గణపురం (ము) చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు ప్రజాస్వామ్య దేశాలలో ఓటర్లచే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియను ఎన్నికల వ్యవస్థగా పేర్కొంటారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగు ఎన్నికల విధానం ప్రజాస్వామ్య విలువల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణలో విద్యార్థులు కీలక భాగస్వామ్యం పోషించే వీలుగా మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియను కొనసాగించామని, తద్వారా పాఠశాలలో కల్పించే మౌలిక వసతుల పట్ల, విద్యార్థుల క్రమశిక్షణ ఉల్లంఘన పట్ల సవరణలు చేయడానికి వీలుంటుందని విద్యార్థుల్లో నాయకత్వ టి వం నం పెంపొందించవచ్చునని తెలియజేస్తూ బాలుర స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.సిద్ధార్థ,అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎస్.రోషన్ బాలికల స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.నిత్య శ్రీ అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ జి.సాన్వి ఎన్నికైన వారికి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్,ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సేంద్రీయ వ్యవసాయం సదస్సులో పాల్గొన్న రైతులు**



**ఎల్కతుర్తి జూలై 30 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం లోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం సహజ సిద్ధ వ్యవసాయంలో భాగంగా జగన్నాథపురం గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందనీ దీనిలో జిల్లల క్లస్టర్ టి. తిరుపతి మాట్లాడుతూ. మన తాతలు ముత్తాతలు సేంద్రియ వ్యవసాయం చేసి మనకు చక్కటి సారవంతమైన భూమిని వాతావరణాన్ని కలుషితం కాకుండా మనకు అందజేశారని, మనం %౦% మన భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు వారి ఇంటి అవసరాలకు కొరకు సహజ సిద్ధ వ్యవసాయం చేయాలని, తద్వారా మన కుటుంబాన్ని గ్రామాన్ని, దేశాన్ని అర్థవంతమైన దేశంగా మార్చగలుగుతామని వివరించడం జరిగింది, ఈ సహజ సిద్ధ వ్యవసాయంలో కార్యక్రమంలో భాగంగా వేప గింజల కషాయము, నీమాస్త్రము, వేస్ట్ డీకంపోజర్, జీవామృతం, ఘన జీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించడం జరిగింది, ఇదే కార్యక్రమంలో జిలుగుల గ్రామవాసి తంగేళ్ల పెళ్లి ఐలయ్య గత ఆరు సంవత్సరాల నుంచి సహజ సిద్ధ వ్యవసాయం చేస్తున్నారు ఆయన తన యొక్క సహజ సిద్ధ వ్యవసాయంలో అనుభవాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రాజెక్టు నుండి వి రఘు మాట్లాడుతూ రైతు సోదరులు ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని కాపాడుతారని, భవిష్యత్తులో ఈ భూమిని సారవంతంగా మన తర్వాతి తరాలకు అందించగలుగుతామని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిసిఐ ఫెసిలిటేటర్స్ రావుల లత, మౌనిక జగన్నాథపూర్ గ్రామ సహజ సిద్ధ వ్యవసాయం చేసే రైతులు పాల్గొన్నారు.

# దర్గా ఉత్సవాలకు సీఎంను ఆహ్వానించిన ఎమ్మెల్యేలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 30,(ప్రజా జ్యోతి):**
హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం రోజు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, కాజీపేట దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా కాజీపేట ఉర్సు (సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా)ఉత్సవాలకు ఆహ్వానించారు.

# స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూలై 30):**
మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బిపిసి, సిఈసి గ్రూపులలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్లను ఆగష్టు 4 వరకు పొందవచ్చని ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ తెలిపారు. 9 తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే అమ్మాయి లకు హాస్టల్ వసతి ఉందని, ఐఐటీ, నీట్, ఈఏ పి సెట్ లాంటి పోటీ పరీక్ష ల కోసం ఫిజిక్స్ వాల, ఖాన్ అకాడమీ లాంటి ఆన్లైన్ కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జులై 30:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్,



రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకె దక్కుతుంది



**గణపురం ప్రజాజ్యోతి జులై 30:**
గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి మాజీ శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి- జ్యోతి బుధవారం స్కూళ్లలో విస్తృత పర్యటనలు చేసి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం విడ్డూరంగా ఉంది గడిచిన 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా అప్పుడు గుర్తుకు రాలేదా పాఠశాలల మీద వీరి ప్రేమ.గడిచిన 10 సంవత్సరాలలో మండల కేంద్రంలో ఒక ఎంఈఓ ను కూడా నియమించలేదుపిల్లలకు ఎటువంటి కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు ఇవ్వలేదు.పాఠ్య పుస్తకలు ఏక రూప దుస్తువులను ఇవ్వలేదు వారు తినే భోజనాన్ని ఒక్కరోజు ఎలా ఉంది అని అడిగిన పాపాన పోయిన నాధుడే లేడు.ఈరోజు మా నాయకుడు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అభివృద్ధిని చూసి ఓర్వలేక. ఏ అంశాల మీద మాట్లాడాలో తెలవక పాఠశాలల చుట్టూ తిరుగుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నిర్మించిన పాఠశాలను ఏ రోజైన తనిఖీ చేశారా. మీ నాయకులైన తనిఖీ చేశారా. కనీసం పాఠశాలలో ఖాళీలు ఉన్నటువంటి పోస్టులను ఏ రోజైన భర్తీ చేశారా. హాస్టల్లో స్కావేందర్స్ పోస్ట్ లను నియమించాలని కూడా లేకుండా మీరు మీ నాయకులు మాట్లాడుతున్నారా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను ప్రతిష్టఅత్మకంగా చేయాలని రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని విద్య వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలకు ఎదిగేలా చేయాలని దృఢ సంకల్పంతో, మా నాయకుడు కృషి చేస్తున్నాడు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ. వైస్ ఎంపీపీ విడుదలైన అశోక్. మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ. మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున గౌడ్.వార్డ్ మెంబర్ గంధం ఓధాకర్. సీనియర్ నాయకులు బాల్య కుమార్. పూదరి రవి. ఎస్కే జానీ. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో పురాతన మహాదేవుని ఆలయంలో గుప్త నిధుల తవ్వకాల కల కలం





**బయ్యారం,జులై 30. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో పురాతన రెండు మహాదేవుని ఆలయాలు ఉన్నాయి.ఒక ఆలయం వెనుక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు,ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతుంది.స్థానికులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండల కేంద్రంలో మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రదేశం దగ్గర అటువైపు రాత్రి సమయంలో ఎవరు రారని గమనించిన,కొంతమంది గుప్త నిధుల వేటగాళ్లు మొక్క జొన్న చేనులో నుండి రోడ్డు పక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్తనిధుల కోసం,గత మూడు రోజుల క్రితం తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.ఆలయం పక్కన రైతులు అక్కడ పరిస్థితిని గమనించి,గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయ్యడంతో గుప్తనిధుల విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆలయ వెనక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్టు తెలుస్తుంది. గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు స్థానికులు గుర్తించారు.దుండగులు వెంట తెచ్చిన జెసిబి వాహనంతో ఆలయ వెనక భాగంలో తవ్వకాలు చేసి,పెద్ద బండ రాళ్లు తీయడం సాధ్యం కాక మధ్యలోనే,తవ్వకాలు వదిలేసి వెళ్లిపోయినట్లు రైతులు ,గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడుతున్నాయి.గుప్త నిధులు తవ్వకాలు జరిపి వెళ్లే క్రమంలో స్మశాన వాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్ వెల్ ను జెసిబి ధ్వంసం చేసినట్టు స్థానికులు ద్వారా తెలుస్తుంది.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై ఉన్న సీసీ టీవీ ఫూటేజ్ ను పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జేసీబీ ఎక్కడిది అనే విషయం తెలుస్తుందని స్థానికుల మాట.గుప్త నిధులు తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు వేడుకుంటున్నారు.

# చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

## ఎంజేపి ప్రిన్సిపాల్ శారద




**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి:**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో బాగా రాణించాలని ఎంజేపి ప్రిన్సిపాల్శారదఅన్నారు.భూపాలపల్లి,ములుగు జిల్లాలో నిర్వహించబడిన 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ జిల్లాల స్థాయిలో మహాత్మ జ్యోతిబాపూలే మొగుళ్లపల్లి, వెంకటాపూర్ విద్యార్థులు పాల్గొని వివిధ క్రీడాంశాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలను,మెడల్స్నుఅందున్నారు. ఈసందర్భంగావిద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించాలన్నారు.క్రీడాలు మానసికఉల్లాసానికిదోహదపడతాయన్నారు.రణధీర్శివకుమార్,శశివర్ధన్, శివకుమార్,సాత్విక్,రామ్ చరణ్,హర్షవర్ధన్,బన్నీ,అభినయ్ లను ప్రిన్సిపాల్ అభినందించారు.

# జనగామలో డాక్టర్ అమర్ సింగ్ నాయక్ అడిషనల్ డైరెక్టర్,మలేరియా, ఫైలేరియా ఆకస్మిక పర్యటన

**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** డా. అమర్ సింగ్ నాయక్, అడిషనల్ డైరెక్టర్, మలేరియా, ఫైలేరియా, తెలంగాణ, హైద్రాబాద్ బుధవారం జనగాం జిల్లాలో పర్యటించి, తెలంగాణ హబ్ ను సందర్శన చేశారు. ల్యాబ్ పరికరాలు అన్ని ఉపయోగిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసు పాజిటివు వివరాలు అడిగి, వాటిని ఏ విధంగా నిర్ధారణ చేస్తున్నారని తెలుసుకున్నారు. జిజిహెచ్ సూపరిండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, పథలాజి విభాగధిపతి, మైక్రో బయలజీ విభాగధిపతి, మలేరియా ప్రోగ్రాం అధికారి, జిల్లా వైద్య మరియి ఆరోగ్య శాఖధికారి తో కలిసి సమీక్షా నిర్వహించారు. అన్ని విభాగాలను సమన్వమంతో పని చెయ్యాలని సూచించారు. పిహెచ్సి కూనుర్ ను సందర్శన చేసి అక్కడి ల్యాబ్, ఫార్మాసి, డెంగ్యూ పాజిటివ్ వ్యక్తి తో మాట్లాడారు. పీహెచ్సీ ఘనపూర్ స్టేషన్ నుండి మెడికల్ ఆపిసర్స్ ప్రోగ్రాం అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సీజనల్ వ్యాధుల పైన సమీక్ష నిర్వహించి, డెంగ్యూ వ్యాధి వచ్చినప్పుడు చేపట్టిన చర్యల పై వైద్యాధికారులను, సబ్ యూనిట్ అధికారులను ప్రశ్నించారు. స్ప్రే విధానం, అంటి లార్వా పద్ధతులను, డెంగ్యూ పాజిటివ్ వచ్చినప్పుడు చేపట్టిన చర్యలు సరైన రీతిలో చేపట్టాలని, విధులలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలియ చేశారు.



# మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూలై 30):**మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల క్లస్టర్ స్పెషల్ ఆఫీసర్ (అర్ డి ఓ) రవి మండల స్థాయి అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు.తాగు నీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు,ఇతర మౌలిక సదుపాయాల కల్పన గురించి చర్చించారు.అనంతరం అర్ డి ఓ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల అభివృద్ధి, ప్రజల అవసరాలు అత్యవసర నిర్వహణ గురించి తగు సూచనలు చేసి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, మండల స్పెషల్ ఆఫీసర్ మానస, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

**- న్యూరో, కిడ్నీ, హృదయ సంబంధిత చికిత్సలు**

**- ఉచితంగా నగదు రహిత సేవలు**

**వరంగల్ సిటీ, జూలై30(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా మెడికవర్ హాస్పిటల్, వరంగల్ వేదికగా అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి వర్గాలు బుధవార్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యూరో సర్జరీ, న్యూరాలజీ, కార్డియాలజీ, సీటీవీఎస్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, సర్జికల్ ఆంకాలజీ తదితర విభాగాలలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాష్ లెస్ వైద్యం అందిస్తున్నారని, హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం సేవలందిస్తోందని తెలిపారు. డా.టి. సంజయ్ (న్యూరో సర్జన్), డా. ప్రియాంక (న్యూరాలజిస్ట్), డా. షఫీ (కార్డియాలజిస్ట్), డా. శ్రవణ్ కుమార్ రాంపల్లి (కార్డియాలజిస్ట్), డా. లక్ష్మణ్ బరుపటి (యూరాలజిస్ట్), డా. రవికిరణ్ (కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్), డా. శ్రవణ్ కుమార్ జోగు(నెఫ్రాలజిస్ట్) , ఇవి కాకుండా మెడికల్ ఆంకాలజీ, జెనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ వంటి విభాగాల్లోనూ మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఇవన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటుంది. ఈ సేవలను అవసరమైన వారు ఆరోగ్యశ్రీ ద్వారా వినియోగించుకోవాలని మెడికవర్ హాస్పిటల్ వర్గాలు తెలిపారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ సిటీ,జూలై 30 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు బుధవారం ఆకస్మికంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంద, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగశాయిపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగింది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని తెలిపారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని, వర్షాకాలంలో సాధారణంగా అంటు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, తీవ్రమైన నీళ్ల, బంక విరోచనాలు, జ్వరం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి కలుషితముగాని నీటిని ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు



వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని కోరినారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇల్లంద జిల్లా పరిషత్ హైస్కూల్లో టీచర్లకు "కిషోర రక్ష "కార్యక్రమంపై అవగాహన కల్పించినారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేటకు సంబంధించిన కొత్త బిల్డింగ్ కి కావాల్సిన స్థలం కొరకు ప్రయత్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, స్థానిక వైద్యాధికారులు, పాఠశాల సిబ్బంది, సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# డ్రైనేజీ జంక్షన్లపై వెంటనే జాలీలు ఏర్పాటు చేయాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- నగరంలో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పలు డ్రైన్ల పరిశీలన**

**వరంగల్ సిటీ, జూలై 30(ప్రజాజ్యోతి):** మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్(జాలి) లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పురపాలికల్లో చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణంలోని పలు మురుగు కాలువల జంక్షన్ లను మురుగునీరు నిలిచే ప్రాంతాలనుమేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ నగరంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగునీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్





నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఈలు, ఏఈలు, సానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీలో భారీగా చేరికలు.

**-బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు.**



**బయ్యారం,,జులై 30. ప్రజా జ్యోతి:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం గ్రామ సరిహద్దులో ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారి పై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి మాజీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పూలబోకేలు ఇచ్చి శాలవాలతో స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్లో భాగంగా సత్యనాయాపురం గ్రామంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా,సమయాభావం వల్ల అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తన వాహనంలో షెడ్యూల్ ఆలస్యం కావడంతో అత్యవసరంగా వెళ్లవలసి వచ్చినట్లు,మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటనకు వస్తానని మాజీ జిల్లా అధ్యక్షునికి ఎలమంచిలి వెంకటేశ్వరరావుకు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలని అనుకున్న నాయకులకు,కొంతమందికి కొంత నిరాశ కలిగి అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు సమక్షంలో, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నాయకులు,మాజీ సర్పంచ్ లు ముఖ్య నేతలు,గంధంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఇర్సులాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రేఖా ఉప్పలయ్య,బీరోని మడవ గ్రామం నుండి లూనావత్ శ్రీను,ఇతర గ్రామాల నుండి ధారావత్ వినోద్ తో పాటు పెద్ద ఎత్తున సుమారుగా 150 మంది కుటుంబాలు సంబందించిన కార్యకర్తలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి క్రాంతి కుమార్,వన్నం రామారావు,కుడియాల చంద్రయ్య,బిజ్జ కనకయ్య,ఆడపు జయ్ ప్రసాద్,నాద్దునరిమంగమ్మ,పోలేబోయిన నరేష్,బానోత్ రమేష్,డెరంగుల రాంబాబు,బొల్లి రామ్మూర్తి,సూర్నపాక విజయ,జెర్రీపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

**మూడు ట్రాక్టర్లు సిజ్.**

**ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్**

**ఎల్కతుర్తి జులై 30 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు పెంచికల్పేట్ వద్ద మూడు ట్రాక్టర్ల ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాన్స్పోర్ట్ చేస్తున్న కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జాన అరవింద్,



పైడిపల్లి శ్రీనివాస్, బొమ్మినేని ప్రవీణ్ కుమారులను ట్రాక్టర్లను పెంచికల్పేట్ ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఎంతటి వారైనా అనుమతులు తీసుకోకుండా ఇసుక రవాణా చేయవద్దని చేస్తే కఠిన చర్యలు తీస్కుంటామని అన్నారు. ఇసుక అవసరం వున్నవారు అనుమతులు తీసుకున్నకే ఇసుక పోయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్ రెడ్డి, సారంగపాణి ఉన్నారు.

# ట్రాఫిక్ జాం

**మార్వాడి షాపుల ముందు అదుపు లేని ట్రాఫిక్.**

**ఉదయం, సాయంత్రం తీవ్ర అంతరాయం**






పరకాల, జూలై 30, (ప్రజా జ్యోతి): పరకాల మున్సిపాలిటీలో బస్టాండ్ కూడలి నుండి జయ డీలక్స్ రోడ్డుకు వెళ్లాల్సిన దారి ఇరుకుగా ఉండడంతో పాటు అధికంగా హెూల్సేల్ , రిటైల్, పాన్ బ్రోకర్ మార్వాడి షాపులు ఉండడంతో వారి షాపులోకి వచ్చే ప్రజలు ఇష్టమున్నట్లుగా రోడ్డుపై వాహనాలను ఆపడంతో ప్రతిరోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం సాయంత్రం ఆఫీసులకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వాహనాలు ఆ దారి నుండి రావాలంటే బెంబేలు పడుతున్న సంఘటనలు కనపడుతున్నాయి. మార్వాడి షాపుల వాళ్ళు తమ షాపుల ముందు బండ్లు నిలపకుండా చూడాల్సిన బాధ్యత ఉన్న వారు వాహనాలను నియంత్రించడం లేదని పరకాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ దారి నుండే నడికూడ మండలంతో పాటు లక్ష్మీపురం, నాగారం తదితర గ్రామాల నుండి అత్యవసర పరిస్థితులలోని రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్న సంఘటనలు కనపడుతున్నాయి. నిత్యం ఆ దారిలో ఉదయం సాయంత్రం ట్రాఫిక్ జామ్ ఏర్పడి తీవ్ర అంతరయం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మార్వాడి షాపు యజమానులతో మాట్లాడి ట్రాఫిక్ నియంత్రించాలని పరకాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.**





పరకాల, జూలై 30, (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పురోగతి గురించి, పనులు పూర్తి చేయడంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుష్మ, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగే విధంగా, బిల్లుల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డా. కే. నారాయణ, మున్సిపల్ ఏఈ రంజిత్, నాలుగో వార్డ్ ఆఫీసర్ కంది శిరీష రెడ్డి, వార్డు ఆఫీసర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ పిలుపు**

వరంగల్ సిటీ, జూలై 30 (ప్రజాజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ హాల్ లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 2న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ ఏఐసిసి లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింఘ్వీఆధ్వర్యంలో జరగనున్న రాజ్యాంగ సవాళ్లపై జాతీయ సదస్సును విజయవంతం చేయాలనీ దానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కానున్నారని తెలిపారు. అందుకు గాను తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా నుండి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, రాష్ట్ర కన్వీనర్లు ముదసిర్ అహ్మద్ కయ్యుమ్, పోషిని రవీందర్, రాజోజు వేణుగోపాల్, కునూరు రంజిత్ గౌడ్,




రాష్ట్ర వైస్ చైర్మన్లు నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ తో పాటు సీనియర్ నాయకులు పసుల యాకస్వామి, గునిగంటి శ్రీనివాస్, రఘుపతి, హరి హర కుమార్, అరుణ్ ప్రసాద్, సూరం నరసింహ స్వామి, దయాన్ శ్రీనివాసన్, శ్రీనాథ్, గంప వినోద్ కుమార్, మహేందర్, రాజు, శ్రీరామ్ నాయక్, భిక్షపతి, సదానందం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**- హాజరైన స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ**

వరంగల్ సిటీ, జూలై 30(ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో బుధవారం శాలివాహన (కుమ్మరి), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి శాలివాహన మహిళ పూజారులు శ్రావణ మాసంలో ఊరిలో ఇంటింటికి తిరిగి భక్తులు సమర్పించిన బియ్యము, నూనె, చక్కెర, చింత పండు వంటి పదార్థాలతో భక్తి శ్రద్ధలతో నైవేద్యం(సల్లు పారం) తయారుచేసి పోచమ్మ కు సమర్పించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. మధ్యాహ్నం శాలివాహనులు డప్పు చప్పుళ్లతో డీజే పాటలతో బోనాలు నెత్తిన పెట్టుకొని, యాట పోతులతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. ఇట్టి బోనాల ఉత్సవానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఏసిఎస్ చైర్మన్







కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ హాజరై అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు పోచమ్మ గుడి నూతన భవనం నిర్మాణం కొరకు సహకరించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలివాహన (కుమ్మరి), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్,

**వల్లెపు ఉపేందర్ రెడ్డి,**

శాయంపేట జూలై 30 ప్రజా జ్యోతి : రైతన్న ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్ అని అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఓంకార్ శత జయంతి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని గుర్తుకు చేశారు. ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా



అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఉస్మాన్. పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి. యువజన సంఘం జిల్లా నాయకులు కర్ర రాజిరెడ్డి. నీల రవీందర్. విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి,కర్ర మనోధర,సతీష్,రాజమౌళి రవీందర్,రాజేశ్వరరావు, మల్లారెడ్డి,ప్రభాకర్ రావు, మంద భద్రయ్య. కూనూరు వెంకటేశ్వర్లు. రాజమౌళి. సునీలు. రాజేశ్వరి. శంకరు. బాబురావు. రాజన్న. సీతారామరెడ్డి. సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.